



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఏప్రిల్ 16, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# మన పథకాలతో మోదీ ఉక్కిరిబిక్కిరి: సీఎం రేవంత్

కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

కులగణన గేమ్ ఛేంజర్ అయ్యింది.. రాజకీయంగా మోదీకి మరణశాసనం..

కంచ గచ్చిబౌలి భూములపై అంతా కలిసి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు

కిషన్‌రెడ్డికి కేటీఆర్ చెప్పాడు.. కిషన్‌రెడ్డి షాకు చెప్తే, ఆయన మోదీకి చెప్పాడు

మోదీ బుల్డోజర్లు, జేసీబీలకు తేడా తెలియదన్నట్టు మాట్లాడుతున్నారు

మంత్రివర్గ విస్తరణను అధిష్టానం ఫ్రీజ్ చేసిందన్న ముఖ్యమంత్రి

**ఐదు కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలని పిలుపు**




హైదరాబాద్: 'మన ప్రభుత్వానికి మంచి పేరు, సాఫీగా నడిచే విధంగా ఆదాయం రావడం బీఆర్ఎస్, బీజేపీలకు ఇష్టం లేదు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఆ రెండు పార్టీలు కలిసి చేసిన కుట్రలే ఇందుకు నిదర్శనం. మనం కోర్టులో గెలిచి ఆ భూములను తీసుకువచ్చాం. మొత్తం 2,200 ఎకరాల్లో మన ప్రభుత్వం క్లెయిమ్ చేస్తోంది 400 ఎకరాలే. మిగిలిన భూముల జోలికి వెళ్లడం లేదు. ఆ 400 ఎకరాల్లో ఐటీ టవర్స్ నిర్మించే ఆలోచనలో ఉన్నాం. అలా జరిగితే రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంది. ఉద్యోగాలు కూడా వస్తాయి. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా కిషన్‌రెడ్డికి చెప్పాడు. కిషన్‌రెడ్డి అమిత్‌షాకు చెపితే అమిత్‌షా మోదీకి చెప్పాడు. మన పథకాలు ప్రధానిని

(మిగతా 2వ పేజీలో)



## కోటి మంది మహిళల్ని కోటీశ్వరుల్ని చేస్తాం

**మా ప్రభుత్వం ఆ లక్ష్యంతోనే పనిచేస్తోంది**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**

**స్త్రీ సమ్మిట్ 2.0కి ముఖ్యఅతిథిగా హాజరు**

హైదరాబాద్: తెలంగాణలో కోటి మంది మహిళల్ని కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఈ దిశలో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. నగరంలో మహిళల భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్‌తో (హెచ్‌సీఎస్‌సీ) కలిసి నగర పోలీసులు మంగళవారం నిర్వహించిన 'స్త్రీ'(షీ ట్రంప్స్ థ్రూ రెస్పెక్ట్, ఈక్వాలిటీ అండ్ ఎంపవర్‌మెంట్) సమ్మిట్ 2.0కు భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బంజారాహిల్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, నీతి ఆయోగ్ సీనియర్ స్పెషలిస్ట్ డాక్టర్ భానుశ్రీ వెల్పాండియన్, ప్రముఖ క్రీడాకారిణి నైనా జైశ్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 'స్త్రీలకు సమాన హక్కులు

(మిగతా 2వ పేజీలో)



## దేశంలో వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామి

**ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి ద్వారా మిగులు ధాన్యానికి పరిష్కారం: మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్ : దేశంలోనే ధాన్యం ఉత్పత్తిలో ఈ ఏడాది తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో సుమారు 280 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయిందని, ఇది ఒక రికార్డు అని చెప్పారు. తెలంగాణ నుంచి తొలిసారి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి అవుతున్న నేపథ్యంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 'బియ్యం ఎగుమతి విధానం' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఉత్తమ్‌కుమార్ మాట్లాడారు. రాష్ట్ర అవసరాలు, ఎఫ్‌సీఐ సెంట్రల్ పూల్, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ తదితరాలకు పోగా ఏటా

(మిగతా 2వ పేజీలో)

## తొలిసారిగా సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్

మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేరును కూడా చేర్చిన ఈడీ

ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ




## కృష్ణా జలాల్లో ఏపీ వాడకం 72.2%

తెలంగాణ వాడకం 27.8 శాతమే

66:34 నిష్పత్తిలో పంపిణీ జరిపినా తెలంగాణకు 68 టీఎంసీల నష్టం

50:50 నిష్పత్తిలో పంపిణీ చేస్తే 235 టీఎంసీల నష్టం

కృష్ణా బోర్డు గణాంకాలతో నీటిపారుదల శాఖ నివేదిక






## భూభారతి పోర్టల్ ప్రారంభం

నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా మొదలు..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి తహసీల్‌లో అవగాహన కార్యక్రమం

## రేవంత్ సర్కార్‌ను కూలిస్తే బీజేపీకి ఏం లాభం?

**:::కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్నారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొడితే బీజేపీకి వచ్చే లాభం ఏంటని ఆయన ప్రశ్నించారు. తొందరపడి తెలంగాణలో ప్రభుత్వాన్ని కూలగొట్టమని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ప్రభుత్వానికి ఐదేళ్లు సమయం ఉంది. ప్రభుత్వాన్ని కూల గొట్టడానికి గుజరాత్ వ్యాపారులకు పని లేదా? వ్యాపారులు వాళ్ల వ్యాపారాలు వాళ్ళు చేసుకుంటున్నారు

(మిగతా 2వ పేజీలో)



## దుబాయ్‌లో తెలంగాణవాసుల హత్య

**మృతుల్లో ఒకరిది నిర్మల్ జిల్లా, మరొకరిది జగిత్యాల జిల్లా.. విద్వేషంతో నరికి చంపిన పాకిస్తానీ**

**విదేశాంగ అధికారులతో మాట్లాడిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్**

**మృతదేహాలను త్వరగా భారత్‌కు తీసుకురావాలని వినతి**

పొట్టకూటి కోసం దుబాయ్ వలస వెళ్లిన ఇద్దరు తెలంగాణ వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. వీరు దుబాయ్‌లోని అల్‌క్యూజ్ ప్రాంతంలో మోడర్న్ బేకరీలో పనిచేస్తున్నారు. వీరితోపాటు అక్కడే పనిచేస్తున్న పాకిస్తాన్‌కు చెందిన వ్యక్తి వీరిని కత్తితో విచక్షణారహితంగా నరికి చంపారు. మతవిద్వేషంతోనే వారిని చంపినట్లు అక్కడ ఉంటున్న తెలంగాణవాసులు చెప్పారు. బేకరీలో శుక్రవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాకిస్తానీ దాడిలో నిర్మల్ జిల్లాకు చెందిన అష్టపు ప్రేమ్‌సాగర్ (40), జగిత్యాల జిల్లాకు చెందిన శ్రీనివాస్ మరణించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన దేగాం సాగర్‌కు గాయాలయ్యాయి. సాగర్‌ను సహోద్యోగులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దాడి ఘటనకు సంబంధించిన

(మిగతా 2వ పేజీలో)

# మన పథకాలతో మోదీ ఉక్కిరిబిక్కిరి: సీఎం రేవంత్

ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. దీంతో ఆయన రంగంలోకి దిగారు. బుల్డోజర్లు, జేసీబీలకు తేడా తెలియదన్నట్టు మాట్లాడుతున్నారు. అందరూ కలిసి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. దేశంలో గుజరాత్ మోడల్ పోయింది. తెలంగాణ మోడల్ ప్రచారంలోకి వస్తోంది. ముఖ్యంగా కులగణన గేమ్ ఛేంజర్ అయింది. రేపు జరిగే బిహార్ ఎన్నికల్లో ముఖ్యపాత్ర పోషించబోతోంది. ప్రధాని మోదీకి ఇది రాజకీయంగా మరణశాసనం కాబోతోంది..' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లోని నోవాటెల్ హెూటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పి) సమావేశంలో ఆయన మాట్లాడారు.

'సన్న బియ్యం, ఎస్సీల వర్గీకరణ, కులగణన, భూభారతి, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అద్భుత కార్యక్రమాలతో ముందుకెళుతున్న రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. కళ్లు కుడుతున్న ప్రతిపక్షాలను కట్టడి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.



### మీరు మళ్లీ గెలవాలంటే ఏం కావాలో అడగండి

ఎవరైనా సరే పార్టీ లైన్‌కు కట్టుబడి ఉండాలి. నేనైనా, డిప్యూటీ సీఎం భట్టి అయినా పార్టీ చెప్పిన మేరకే పనిచేస్తాం. ప్రభుత్వంతో పాటు పార్టీ బలంగా ఉంటేనే మరోసారి గెలుస్తాం. మీరు రెండోసారి గెలవాలంటే మీ నియోజకవర్గంలో ఏం కావాలో నివేదిక తయారు చేసుకోండి. అవసరమైతే కన్సల్టెంట్‌ను పెట్టుకోండి. మే 1 నుంచి మీకు అందుబాటులో ఉంటా. మీ నివేదికలు నాకివ్వండి. నేను కూడా వెరిఫై చేసుకుని నిధులు కేటాయిస్తా. మీ నియోజకవర్గాలకు వస్తా. పాదయాత్రలా, కార్నర్ మీటింగ్‌లా, బహిరంగ సభలా.. ఏం పెడతారో మీ ఇష్టం. ఈ విషయంలో డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు కార్యాచరణ ఇస్తారు.

### జూన్ 2 నుంచి జనాల్లోకి వస్తా..

నేను కూడా జూన్ 2 వరకు జనాల్లోకి వస్తా. మన ప్రభుత్వం ఏం చేస్తోందో ప్రజలకు వివరిద్దాం. సన్న బియ్యం పథకంతో ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తోంది. సన్నబియ్యం కాంగ్రెస్ పార్టీ పథకం. ఇది పేటెంట్, మన బ్రాండ్. సన్న బియ్యంతో పాటు ఎస్సీల వర్గీకరణ, కులగణన, భూభారతి, ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఈ విషయంలో ఇన్‌చార్జి మంత్రులు కీలక పాత్ర పోషించాలి. పార్టీ ప్రతిష్టను ఎవరూ దెబ్బతీయొద్దు..' అని రేవంత్ అన్నారు.

### భారత్ సమ్మిట్‌కు రాహుల్, ప్రియాంక

'మంత్రివర్గ విస్తరణను రిజర్వుడ్ ఫర్ జడ్జిమెంట్ తరహాలో అధిష్ఠానం ఫ్రీజ్ చేసింది. ఎవరేం చెప్పుకోవాలన్నా హైకమాండ్‌కు చెప్పుకోవాలి. భువనగిరి ఎంపీ కిరణ్‌రెడ్డి తను వెళ్లిన చోటల్లా ఒక మంత్రిని ప్రకటిస్తున్నాడు. అది సరైంది కాదు. అద్దంకి దయాకర్ చాలా ఓపికగా వెయిట్ చేశాడు. పార్టీ లైన్‌లో పనిచేశాడు. అవకాశం వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెలలో నిర్వహించే భారత్ సమ్మిట్‌కు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీలు వస్తున్నారు. అంతర్జాతీయ ప్రతినిధులు కూడా వస్తారు. పీసీసీ అధ్యక్షుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యతను మంత్రులకివ్వాలి..' అని సీఎం చెప్పారు.

### అవి వారి అస్తిత్వానికే ప్రమాదం: డిప్యూటీ సీఎం భట్టి

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. సంక్షేమం ఒక ఎత్తయితే ఎస్సీల వర్గీకరణ, బీసీల కులగణన కార్యక్రమాలను గొప్ప గొప్ప నాయకులే చేయలేకపోయినా, తెలంగాణ ప్రభుత్వం ధీరోదాత్తంగా చేసిందని అన్నారు. ఇవి బీఆర్ఎస్, బీజేపీలను కట్టి మూలన పడేస్తాయని, వారి అస్తిత్వానికే ప్రమాదంగా మారనున్నాయని వ్యాఖ్యానించారు. సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు సీఎం చెక్కులు అందజేశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్‌లను అభినందించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులు కూడా హాజరయ్యారు.

### బెంబేలెత్తించిన లిఫ్ట్

సీఎల్పీ సమావేశం జరిగే రెండో అంతస్తుకు వెళ్లేందుకు గాను సీఎంతో పాటు పలువురు నేతలు లిఫ్ట్ ఎక్కారు. రెండో అంతస్తుకు వెళ్లిన ఆ లిఫ్ట్ అకస్మాత్తుగా మళ్లీ వేగంగా కిందకు వచ్చింది. దీంతో గాభరాపడిన వారంతా మరో లిఫ్ట్‌లో సమావేశ హాలుకు వెళ్లారు.

# పిల్లలు కిడ్నాపైతే ఆస్పత్రి లైసెన్స్ రద్దు: సుప్రీం

న్యూఢిల్లీ: ఏదైనా ఆస్పత్రి నుంచి పసికందు అపహరణకు గురైతే నిర్లక్ష్యానికి శిక్షగా ఆ ఆస్పత్రి లైసెన్స్‌ను రద్దుచేయాలని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అంతర్రాష్ట్ర నవజాత శిశువుల కిడ్నాప్ రాకెట్‌లో సూత్రధారులైన 13 మంది నిందితులకు అలహాబాద్ హైకోర్టు గతంలో ఇచ్చిన బెయి ల్‌ను రద్దు చేస్తూ జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం మంగళవారం అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు, హైకోర్టులకు కీలక ఉత్తర్వులిచ్చింది. "దేశవ్యాప్తంగా అన్ని హైకోర్టులు, జిల్లా కోర్టులు పెండింగ్‌లో ఉన్న పిల్లల కిడ్నాప్‌లు, అక్రమ రవాణా కేసులపై తక్షణం దృష్టిపెట్టాలి. ట్రయల్ కోర్టు ల్లోని కిడ్నాప్‌ల కేసుల వివరాలు తెప్పించుకోవాలి. ఈ మేరకు మేం సర్క్యులర్ జారీ చేసిన ఆరు నెల ల్లోపు ట్రయల్ కోర్టుల్లో ఈ కేసుల విచారణ కచ్చితంగా పూర్తవ్వాలి. అవసరమైతే కేసులను ప్రతిరోజూ విచారించండి. విచారణ పూర్తవగానే హైకోర్టులు మాకు నివేదించాలి" అని ధర్మాసనం సూచించింది. "మానవుల అక్రమ రవాణా ముఖ్యంగా ఆస్పత్రుల్లో నవజాత శిశువులు, బహిరంగ ప్రదేశాల్లో చిన్నారుల కిడ్నాప్ ఉదంతాల నివారణలో రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాల్లో తీవ్ర లోపాలున్నట్లు భారతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్(బర్డ్) గుర్తించింది. 2023 ఏప్రిల్ 12వ తేదీన బర్డ్ ఇచ్చిన నివేదికను రాష్ట్రాలు కూలంకషంగా పరిశీలించాలి. నివేదికలోని ప్రతి అంశాన్ని, చేసిన ప్రతి సిఫార్సును రాష్ట్రాలు తప్పక పాటించాలి. మా ఆదేశాలను తూ.చ.తప్పకుండా అమలుచేయండి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉండొద్దు" అని సుప్రీంకోర్టు ఆదేశించింది. "కిడ్నాపర్ల చెర నుంచి విముక్తి పొందిన చిన్నారులను బాలల ఉచిత, నిర్బంధ విద్య,2009 చట్టం ప్రకారం స్కూళ్లలో చేర్పించండి. వాళ్ల విద్యావసరాలు తీర్చండి" అని సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. " కిడ్నాపర్ల పంథా మారింది. వినూత్న మార్గాల్లో అపహరణ నేరాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి నిందితులకు అలహాబాద్ హైకోర్టు అత్యంత నిర్లక్ష్యంగా బెయిల్ మంజూరుచేయడం నిజంగా బాధపడాల్సిన విషయం. ఈ నిర్లక్ష్య ధోరణి కారణంగా ఇలాంటి మరెందరో నిందితులు బయటికొచ్చి పత్తాలేకుండా పారిపోతున్నారు. దీంతో కేసుల్లో పురోగతి ప్రశ్నార్థకంగా మారుతోంది. కనీసం ఆ నిందితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారానికి ఒకసారైనా హాజరయ్యే హైకోర్టు షరతును విధిస్తే బాగుండేది. ఈ కేసుల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ వైఖరి సైతం విస్మయం కల్గిస్తోంది. హైకోర్టు ఈ కేసులో బెయిల్ ఇస్తే ఇంతకాలమైనా యూపీ సర్కార్ ఎందుకు బెయిల్‌ను సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించలేదు?. ఈ కేసు తీవ్రతను రాష్ట్రప్రభుత్వం ఏమాత్రం అర్థంచేసుకోలేదు" అని సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. బాధితులు, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని యోగి సర్కార్‌ను ఆదేశించింది. నిందితులను రెండు నెలల్లోపు పట్టుకోవాలని ఆదేశించింది.

# రేవంత్ సర్కార్‌ను కూలిస్తే బీజేపీకి ఏం లాభం?

అని వ్యాఖ్యానించారు. తాజాగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టే ఉద్దేశ్యం మాకు లేదు. దీంతో, బీజేపీకి వచ్చే లాభమేమీ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. అది అందరికీ తెలుసు. వచ్చే ఎన్నికల్లో గెలుపు బీజేపీదే. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై ఎటువంటి తొందర లేదు. త్వరలో కొత్త అధ్యక్షుడి నియామకం జరుగుతుంది. భూములు అమ్మకం, మద్యం అమ్మకం, అప్పులు తేవడంలో తెలంగాణను నంబర్ వన్‌గా మార్చారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి ఇలా చెట్లు నరికిన ఘటనలు దేశంలో తెలంగాణలో తప్ప ఎక్కడ జరగలేదు. హెచ్‌సీయూలో చెట్లు కొట్టిన %ూ×% వీడియో పోస్టుపై కేసు పెడితే పెట్టుకోండి. భావితరాలకు ల్యాండ్ కాపాడాల్సిన బాధ్యత మనపైన ఉంది. భూములు అమ్మకం ద్వారానే ప్రభుత్వం నడపాలని అనుకోవద్దు. రేవంత్ ఏ బ్రాండ్ అనేది వచ్చే ఎన్నికల్లో తేలుతుంది. నేషనలిజమే నా బ్రాండ్. ప్రాజెక్ట్ పూర్తి కాకుండా ఎస్ఎల్‌బీసీపై నేషనల్ డ్యాం సెక్యూరిటీ అథారిటీకి ఎలా ఫిర్యాదు చేస్తాం?. సింగరేణి కార్మికులకు ఐటీ పన్నులు మేం అధికారంలోకి వస్తే రియింబర్స్ చేస్తాం. సింగరేణి కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేస్తారు. వాళ్లది వైట్ కాలర్ జాబ్ కాదు.

### ప్రభుత్వాన్ని కూలగొడితే బీజేపీకి లాభం ఎంటి?: కిషన్ రెడ్డి

సన్నబియ్యంపై.. ఏ రాష్ట్రంలోనైనా ఆ రాష్ట్ర ప్రజల అవ సరానికి అనుగుణంగా ఇస్తాం. కొన్ని రాష్ట్రాల్లో గోధుమలు కూడా సరఫరా చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కోటా కాకుండా ప్రతీ లబ్దిదారుడికి అదనంగా ఐదు కేజీల సన్న బి య్యం ఇచ్చి చూపించాలి. దొడ్డు బియ్యం పైసలతోనే సన్న బి య్యం ఇస్తున్నారు. దీంట్లో కొత్తగా ఏముంది? అని ప్రశ్నిం చారు. పార్లమెంట్ ఎన్నికలలో తమిళనాడులో నష్టపోయా మని.. అక్కడ పొత్తుకు వెళ్లాం. య అధ్యక్షుడిగా నా పేరు ప్రచారంపై అటువంటి ప్రస్తావనే లేదు. దక్షిణాదికి లోక్ సభ సీట్లు తగ్గుతాయనేది గాలి ప్రచారం మాత్రమే. అన్యాయంగా వక్ఫ్ పేరుతో ఆక్రమించిన భూముల కోసమే కొంతమంది ఆందోళనలు చేస్తున్నారు. ఎంఐఎం నేతలు, అక్రమంగా లబ్ది పొందిన వారే ఆందోళనల్లో ఉన్నారు. ఏ ఒక్క సామాన్య, పేద ముస్లిం కూడా ఆందోళన చేయడం లేదు. వక్ఫ్ సవరణ చట్టం మీద భూ బకాసురులు ఉద్యమం చేస్తున్నారు. ముస్లిం ప్రార్థన మందిరాలను, వక్ఫ్‌కు సంబంధం లేదు' అని అన్నారు.

# దేశంలోనే మొదటిస్థానంలో తెలంగాణ పోలీసింగ్

హైదరాబాద్: జాతీయ స్థాయిలో రాష్ట్ర పోలీసులు సత్తా చాటారు. అత్యుత్తమ పోలీసింగ్‌కు సంబంధించి ఇండియన్ జస్టిస్ రిపోర్ట్ %-%2025 ర్యాంకింగ్‌లో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. ఏపీ రెండో స్థానంలో ఉంది. అత్యుత్తమ పోలీసింగ్‌కు 10 మార్కుల ప్రాతిపదికన తెలంగాణ 6.48 మార్కులతో టాప్‌లో నిలవగా, 3.36 మార్కులతో పశ్చిమ బెంగాల్ అట్టడుగున నిలిచింది. పోలీస్, న్యాయవ్యవస్థ, జైళ్లశాఖ, లీగల్ ఎయిడ్ పనితీరుపై ఇండియన్ జస్టిస్ రిపోర్ట్ (ఐజేఆర్) 2019 నుంచి ప్రతి ఏటా నివేదిక విడుదల చేస్తోంది. ఈ క్రమంలో తాజా రిపోర్టు మంగళవారం విడుదలైంది. అత్యుత్తమ పోలీసింగ్‌లో తొలి స్థానాన్ని దక్కించుకున్న తెలంగాణ..పోలీస్, న్యాయవ్యవస్థ, జైళ్లశాఖ, లీగల్ ఎయిడ్ తదితర అంశాలన్నీ కలిపి జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. అన్ని విభాగాల్లో కలిపి గత నివేదికలో 11 స్థానంలో నిలిచిన తెలంగాణ ఈ ఏడాది మూడో స్థానానికి ఎగబాకడం గమనార్హం. కాగా అన్ని అంశాల్లో కలిపి 2025లో కర్ణాటక మొదటి స్థానంలో ఉండగా, ఏపీ రెండో న్యాయవ్యవస్థస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ, కేరళ, తమిళనాడు నిలిచినట్టు నివేదిక వెల్లడించింది.

### 50 శాతం పెరిగిన ఖైదీల సంఖ్య

జాతీయ స్థాయిలో పోలీస్%-%పౌరుల నిష్పత్తి పరిశీలిస్తే.. ప్రతి లక్ష మంది పౌరులకు 155 మంది పోలీసులు ఉన్నట్టు నివేదిక తెలిపింది. బిహార్‌లో అతి తక్కువగా ప్రతి లక్షమంది పౌరులకు 81 మంది మాత్రమే పోలీసులు ఉన్నట్టు పేర్కొంది. కాగా గత దశాబ్దకాలంగా దేశవ్యాప్తంగా జైళ్లలో ఖైదీల సంఖ్య 50 శాతం పెరిగినట్టు నివేదిక వెల్లడించింది. ఇందులో అండర్ ట్రయల్ ఖైదీల సంఖ్య గతంతో పోలిస్తే 66 శాతం నుంచి 76 శాతానికి చేరినట్టు తెలిపింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల బడ్జెట్‌లలో క్రిమినల్ జస్టిస్ సిస్టంకు ఇస్తున్న కేటాయింపులలో అత్యధిక భాగం జీతభత్యాలకే ఖర్చవుతుండగా, అతికొద్ది మొత్తం మాత్రమే మౌలిక వసతుల కేటాయింపునకు ఖర్చు చేస్తున్నట్టు నివేదిక వెల్లడించింది. అదేవిధంగా పోలీస్‌శాఖలో మహిళల సంఖ్య 8 శాతం మాత్రమే ఉన్నట్టు తెలిపింది. మహిళా అధికారుల సంఖ్య 10 శాతానికే పరిమితం అయినట్టు వివరించింది. తెలంగాణ పోలీస్‌శాఖలో మహిళా సిబ్బంది సంఖ్య 8.7 శాతం కాగా, మహిళా అధికారుల సంఖ్య 7.6 శాతంగా ఉందని ఐజేఆర్ తెలిపింది.

# కూలుస్తామంటే చేతులు కట్టుకుని కూర్చోం



### ప్రభుత్వాన్ని కూలుస్తామని చెప్పిన వ్యక్తి కేసీఆర్ ఆత్మ

### కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రులు, పీసీసీ చీఫ్ ధ్వజం

హైదరాబాద్: ఎమ్మెల్యేలను కొనుక్కునైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలని తమపై ఒత్తిడులు వస్తున్నాయంటూ దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రులు, కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు. కూలుస్తామంటే తాము చేతులు కట్టుకుని కూర్చోమని ప్రశ్నించారు. మంగళవారం నోవాటెల్ హెూటల్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఐదేళ్లే కాదని.. రానున్న మరో ఐదేళ్లు కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని చెప్పారు. భూభారతి అమల్లోకి తేవడంతో వారికి భయం పట్టుకుందని, వారి అక్రమాలు ఎక్కడ బయటకు వస్తాయోననే భయం బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తోందని చెప్పారు. ఈ వ్యాఖ్యలు చేసిన ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ అని, ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో భాగంగానే ఈ వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభాకర్‌రెడ్డిది ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం అనుకున్నానని, ఆయన ఈ మధ్య జ్యోతిషం కూడా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వమంటే బీఆర్ఎస్‌లోని ఆ నలుగురు నాయకులకు కళ్లమంట అని అన్నారు. అందుకే పిల్లి శాపాలు పెట్టిస్తున్నారని, ఆ శాపనార్థాలకు ప్రభుత్వం పడిపోదని అన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీగా నియోజకవర్గ బాధ్యత తీసుకొని మొట్టమొదటి కార్యక్రమంలో పాల్గొన్న సామ మహేందర్‌రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 15: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ చలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ డి.చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,నియోజకవర్గం సీనియర్ నాయకుడు కాకి దశరథ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,మాజీ సర్పంచులు రామకృష్ణ రెడ్డి, భూపాల్ రెడ్డి,గోపాల్ రెడ్డి,శ్రీలతశ్రీహరి,జ్యోతిచంద్రశేఖర్,గోవర్ధన్ నాయక్, జంగయ్య, సీనియర్ నాయకుడు సుదర్శన్ రెడ్డి,మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి,డైరెక్టర్ నరసింహ,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,జైపాల్,లక్ష్మణ్ చారి,వెంకటేష్ గౌడ్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## దుబాయ్‌లో తెలంగాణవాసుల హత్య

సమాచారాన్ని బయటకు చేరవేస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని యాజమాన్యం హెచ్చరించినట్లు వారి బంధువులు చెప్పారు. నిర్మల్ జిల్లా సోన్ మండలానికి చెందిన ప్రేమ్‌సాగర్ (40) ఇరవై ఏళ్లుగా గల్ఫ్‌లో పనిచేస్తున్నాడు. ఏడాదిన్నర క్రితం దుబాయ్‌లోని మోడర్న్ బేకరీలో యంత్రం ఆపరేట్ చేసే పనిలో చేరాడు. ప్రేమ్‌సాగర్‌కు తల్లి లక్ష్మి, భార్య ప్రమీల (35), కూతుళ్లు విజ్ఞశ్రీ (9), సహస్ర(2) ఉన్నారు. పదిరోజుల క్రితమే ప్రేమ్‌సాగర్ నాన్నమ్మ ముత్తమ్మ (90) చనిపోయారు. ఆమె పెద్దకర్మ చేసిన శుక్రవారం రోజే ప్రేమ్‌సాగర్ హత్యకు గురయ్యాడు. ప్రేమ్‌సాగర్ మృతి వార్తను ఆయన కుటుంబసభ్యులకు చెప్పలేదు. ప్రేమ్‌సాగర్ తన చిన్నకూతురు సహస్ర తల్లి కడుపులో ఉన్నప్పుడే దుబాయ్ వెళ్లాడు. తను పుట్టినప్పటి నుంచి గ్రామానికి రాలేదు. బిడ్డను చూడకుండానే ఆయన తనువు చాలించడం స్థానికులను కలచివేస్తోంది. కాగా, దుబాయ్‌లో మరణించిన జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన స్వర్గం శ్రీనివాస్ (42)కు భార్య మంజుల, ఇద్దరు కుమారులు, తల్లి ఉన్నారు. శ్రీనివాస్ మృతి విషయం ఆయన తల్లి రాజవ్వకు ఇంకా చెప్పలేదు. ప్రేమ్‌సాగర్ కుటుంబానికి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అండగా నిలిచారు. మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి తీసుకురాగవడంతోపాటు నిందితులపై కఠినచర్యలు తీసుకునేలా చూడాలని విదేశాంగ శాఖను కోరారు. ఇద్దరు తెలంగాణ వ్యక్తులను ఓ పాకిస్తానీ హత్య చేసిన ఘటనపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో చొరవతీసుకుని వీలైనంత త్వరగా మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడంలో సహకరించాలని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన విదేశాంగ మంత్రి జైశంకర్ ఆదేశాలకు అనుగుణంగా దుబాయ్ లోని భారత కాన్సులేట్ అధికారులు.. బుర్ దుబాయ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు వివరాలను తెలుసుకున్నారు. ఉద్దేశపూర్వక హత్యకేసుగా నమోదు చేశామని పోలీసులు వారికి చెప్పారు. కాగా, ఇద్దరు తెలంగాణ కార్మికులు మరణించడంపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విచారం వ్యక్తం చేశారు. భారత కాన్సులేట్ ద్వారా దుబాయ్ పోలీసులు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఆయన ప్రేమ్ సాగర్ సోదరుడు అష్టపు సందీప్‌తోనూ మాట్లాడారు.

## తొలిసారిగా సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్

నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను పేర్కొంది. ఇదివరకే ఈ కేసుతో సంబంధం ఉన్న ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు జారీ చేసింది. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేర్లను పేర్కొంటూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఏప్రిల్ 25వ తేదీన ప్రత్యేక కోర్టు ఈ కేసును విచారించనుంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే మొదటిసారి. హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది.

## దేశంలో వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామి

న్యూఢిల్లీ: రైతన్నలకు శుభవార్త. ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) మంగళవారం ప్రకటించింది. వర్షపాతం 96 శాతం నుంచి 104 శాతం నమోదైతే సాధారణ వర్షపాతంగా పరిగణిస్తారు. ఈసారి దేశంలో మొత్తం దీర్ఘకాల సగటు వర్షపాతం 105 శాతంగా ఉంటుందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర తెలియజేశారు. సాధారణ వర్షపాతానికి 30 శాతం, సాధారణం కంటే అధిక వర్షపాతానికి 33 శాతం, సాధారణం కంటే అత్యధిక వర్షపాతానికి 26 శాతం అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. రుతుపవనాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ స్పష్టంచేసింది. తమిళనాడుతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. మొత్తం సీజన్‌లో ఎల్‌నినో పరిస్థితులు నెలకొనే అవకాశం లేదని తెలియచెప్పింది. 1971 నుంచి 2020 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా సీజన్ వర్షపాతం దీర్ఘకాల సగటు 87 సెంటీమీటర్లుగా నమోదైందని ఐఎండీ తెలియజేసింది. నైరుతి రుతుపవనాలు ప్రతిఏటా జూన్ 1వ తేదీకల్లా కేరళలో ప్రవేశిస్తుంటాయి. సెప్టెంబర్ రెండోవారం కల్లా రుతుపవనాల సీజన్ ముగుస్తుంది.

## ఈసారి సాధారణం కంటే అధిక వర్షపాతం

న్యూఢిల్లీ: రైతన్నలకు శుభవార్త. ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) మంగళవారం ప్రకటించింది. వర్షపాతం 96 శాతం నుంచి 104 శాతం నమోదైతే సాధారణ వర్షపాతంగా పరిగణిస్తారు. ఈసారి దేశంలో మొత్తం దీర్ఘకాల సగటు వర్షపాతం 105 శాతంగా ఉంటుందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర తెలియజేశారు. సాధారణ వర్షపాతానికి 30 శాతం, సాధారణం కంటే అధిక వర్షపాతానికి 33 శాతం, సాధారణం కంటే అత్యధిక వర్షపాతానికి 26 శాతం అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. రుతుపవనాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ స్పష్టంచేసింది. తమిళనాడుతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. మొత్తం సీజన్‌లో ఎల్‌నినో పరిస్థితులు నెలకొనే అవకాశం లేదని తెలియచెప్పింది. 1971 నుంచి 2020 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా సీజన్ వర్షపాతం దీర్ఘకాల సగటు 87 సెంటీమీటర్లుగా నమోదైందని ఐఎండీ తెలియజేసింది.



## సిల్ట్ ఎత్తివేస్తున్న పనులను పరిశీలించిన పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, ఏప్రిల్ 15 ( వార్త మిర్రర్ ) :మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీలోని నాలలో సిల్ట్ ఎత్తివేస్తున్న పనులను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్, ఇంజనీరింగ్ అధికారులు డిఈ రూపా, ఏఈ శ్రవంతి, మరియు స్థానిక కాలనీవాసులు ధర్మారెడ్డి, కోటేశ్వరి, రాపోలు శ్రీనివాస్, పోకల నిర్మల, ప్రదీప్ సాహు, పోకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## నాచారం డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ వినతి

నాచారం, ఏప్రిల్ 15 ( వార్త మిర్రర్ ) :

నాచారం డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ కు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ వినతి. నాచారం డివిజన్లో ప్రధానంగా ఎండాకాలం అయినా కూడా పటేల్ కుంట చెరువులలో పెద్ద ఎత్తున గుర్రపు డెక్క నిలిచి ఉండడంతో విపరీతమైన దోమల సమస్యతో నాచారం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే చెరువులోని గుర్రపు డెక్క తొలగించాలని కోరడం జరిగింది. అలాగే హిందూ స్మశాన వాటిక లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువుపై ఏర్పాటు చేసిన వీధి దీపాలు పనిచేయడం లేదని ఫిర్యాదు చేయడం జరిగింది. అన్ని సమస్యలపై సానుకూలంగా జోనల్ కమిషనర్ స్పందించడం జరిగింది. జోనల్ కమీషనర్ ను కలిసిన వారిలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఉన్నారు.



## పేద పిల్లల చదువుకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి ఏప్రిల్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం లోని గుండూరు గ్రామానికి చెందిన బోడ బీరప్ప కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఇంటి పెద్ద బీరప్ప మృతి చెందడంతో భార్య ,పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో పిల్లల్ని చదివించుకోలేని పరిస్థితిని గురించి కార్మిక సంఘం అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ,ఉప్పల వెంకటేష్ స్పందించి గుండూరు గ్రామంలోని బీరప్పపిల్లలని ఇద్దరినీ చేర తీసి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేసి, బీరప్ప ఇద్దరి మగ పిల్లల చదువుని తమ ట్రస్టు ద్వారా చదివించే బాధ్యత తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.




## స్థానిక సంస్థ ఎన్నికల్లో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

### - మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

కల్వకుర్తి ఏప్రిల్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం నాడు బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలలో బిజెపి విజయ దుందుభి మోగిస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రాష్ట్రంలో దాదాపు సగం బిజెపి ఎంపీల పాలనలో ఉందని వచ్చే ఎన్నికల్లో పూర్తిగా తెలంగాణ రాష్ట్రం బీజేపీ వశం అవుతుందని భవిష్యత్తు బిజెపి దేనని దానికి అనుగుణంగా కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు కల్వకుర్తి రూరల్ క్రియాశీలక సభ్యుల సమావేశం మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో,కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్,సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి,సూర్య కృష్ణ గౌడ్,నరెడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర రవి గౌడ్,నర్సిరెడ్డి, సురేందర్ గౌడ్, శ్యామ్, కృష్ణారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్లు కృష్ణారెడ్డి, వివేకానంద, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్,అంజన్ రెడ్డి,మాయని రాజశేఖర్, నాయకులు వెంకటేష్ యాదవ్, నరేష్ గౌడ్, బాలరాజు గౌడ్, దేవర్ల అంజి, కుంభం రాజశేఖర్, నాప శివ, శివకుమార్, శేఖర్ రెడ్డి వాకిటి శ్రీకాంత్, శ్రీరామదాసు మహేష్,అరవింద్ రెడ్డి లక్ష్మీనరసింహ ,సంతోష్ నాయక్, తాళ్ల మహేష్, జిల్లా మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రవి కుమార్ యాదవ్ చే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

### బిజెపి నాయకులు పత్తి భాషా శివ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 15.. ఓంకార్ నగర్ కాలనీలో బీజేపీ ఎస్సీ మోర్చా పత్తి బాషా శివ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన షెడ్యూల్ కులాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మారబోయిన రవి కుమార్ యాదవ్ సమక్షంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహాన్నీ ఆవిష్కరించారు. అనంతరం అతిథులు పూల మాలలు వేసి అంబేద్కర్ బహుజన బిడ్డల అభివృద్ధి కోసం చేసిన అవిశ్రాంతంగా చేసిన సంస్కరణలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి సందర్భంగా వారి విశిష్ట సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజయేందర్ సింగ్ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలివెముల మనోహర్,మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది మాణిక్ రావు, మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కిష్టాపురం ప్రభాకర్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగుల్ ,గుండె గణేష్ ముదిరాజ్ ,జాజి రావు, రాము , వరప్రసాద్ , జాజిరావు శ్రీనివాస్ , సురేష్ , శివరాజ్ , రత్నకుమార్ ,పవన్ యాదవ్, కుమారస్వామి, అభిరామ్, ప్రభాకర్, లతో పాటు ఓంకార్ నగర్ కాలనీ కి చెందిన బస్తీ వాసులు రామాంజనేయులు, అంజప్ప ,ఇషాకు బి.చోటారాం ,జి.సురేష్ కుమార్,జి.సంతోష్ కుమార్ ,బి.సురేష్ కుమార్ ,ఎం.ఎల్లప్ప,జి.రాజు ,జి.హనుమంతు, శేఖర్ దాసు,బేడ బుడగ జంగం జన సంఘం నాయకులుకప్పరి జంగయ్య , కోమారి కోటయ్య, సల్ల ఆంజనేయులు ,డొక్కా మొగిలయ్య , పస్తం సారయ్య , ఉబుది శివ, బుచ్చప్ప, ,కోమారియాదగిరి కళ్లెం బాబు ,కొండపల్లి సమ్మయ్య, పత్తి వెంకటేష్ ,కళ్లెం భాస్కర్, కళ్లెం యాదగిరి ,పత్తి రవి ,పత్తి మహేష్ ,కడమంచి భాస్కర్ ,వారణాసి అఖిల్ చల్లామచ్చ గిరి, చల్లా ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి కి రవీంద్రభారతిలో ఘన సన్మానం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 15 ..... దళితుల అభ్యున్నతి సంక్షేమం కోసం కృషి చేస్తున్న దళిత జన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ యాదగిరిని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ చేస్తూ,అంబేద్కర్ ఆశయ సాధనలో దళిత సంఘాల్లో పనిచేస్తున్న, దళిత నాయకుల్ని గుర్తిస్తూ, వారు చేస్తున్న కృషికి, నిత్యం ప్రజలతో మమేకమవుతూ, ఘనంగా పెద్ద ఎత్తున కార్యక్రమాల నిర్వహణ ప్రజా సమస్యలపై పోరాటం అనేక ఉద్యమాలు చేస్తూ, నిత్యం ప్రజా శ్రేయస్సు కోరే, ఉద్యమ నాయకుల్ని గౌరవంగా సన్మానిస్తూ, వారికి అవార్డుల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం జరిగిందని బొజ్జ యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఇటికే రాజు మాదిగ ని కార్య నిర్వహణ చైర్మన్ గా, చెరుకు రామచంద్రం ను వైస్ చైర్మన్ గా బాధ్యతలప్పగిస్తూ, ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవార్డుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని రంగాల్లో ఉద్యమాలు చేసి సమస్యలపై నిర్విరామంగా పోరాటం, చేసిన వారిని ఘనంగా సన్మానిస్తూ అవార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి కి ,అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆహ్వానించి కార్యనిర్వహకులు మేడి పాపయ్య చేతుల మీదుగా దళితరత్న అవార్డు ప్రధానం చేస్తూ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జ యాదగిరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంత ఘనంగా అంబేద్కర్ ఉత్సవాల నిర్వహణ చేసి, అంబేద్కర్ వాదుల్ని ఉద్యమ నాయకుల్ని గుర్తించి ఈ విధంగా దళితరత్న అవార్డు ప్రధానం చేయడం. చాలా సంతోషంగా ఉందన్నారు.. ఈ అవార్డుతో రెట్టించిన ఉత్సాహంతో, అంకితభావంతో పని చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర కార్యదర్శి భావనపల్లి గంగాధర్, రాష్ట్ర నాయకులు ఎదునూరి సంపత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇదేంది పరమేశా ...?? ఒక్కొక్కరికి ఒక్కొక్క నిబంధనల......???

### చైన్ మైన్ లా అండదండలతోనే అక్రమ నిర్మాణాల జోరు...

### ఆగని అక్రమ నిర్మాణాలు

### - చోద్యం చూస్తున్న అధికారులు

### రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణాదారులు





శేరిలింగంపల్లి వార్త మిర్రర్: ఒక వైపు అక్రమ నిర్మాణాలను ఉపేక్సించేది లేదు అంటూనే అధికారులు అక్రమ నిర్మాణాదారులకు కొమ్ము కాస్తున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శ్రీరాం నగర్ ఏ, బి, సి, బ్లాకుల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అడిగే నాథుడే లేడన్నట్లు రెచ్చిపోతున్నారు. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితి లో ఉపేక్షించమని చెప్పే జోనల్ కమిషనర్ మాటలను అక్రమార్కులు పెడచెవిన పెట్టినా అధికారులు చూడకపోవడం లో అంతర్యం ఏమిటో వారికే తెలియాలి. సాక్షాత్తు జోనల్ కమిషనర్ చెప్పినా వినట్లేదు అంటే అక్రమార్కులు ఎంతకు తెగించారో, లేక పైకి మాత్రమే. గంబీ ప్రకటనలు ఇచ్చే కమిషనర్ లోపల ములాకత్ అయ్యారా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. పరిస్థితి కూడా అందుకు అనుకూలంగానే కన్పిస్తుంది. అందుకే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. మామూళ్లు ఇచ్చుకో.......అంతస్తులు వేసుకో........ సంబందించిత టౌన్ ప్లానింగ్ అధికారులకు మామూళ్లు ఇచ్చుకొని అంతస్థులకు అంతస్థులు నిర్మిస్తున్నారు. నిబంధనలు, గిబందనలు జాంతానై అన్నట్లు వ్యవహారిస్తూ మూడు పర్మిషన్లు ఆరు అంతస్థులు అన్నట్లు నడుస్తుంది వ్యవహారం. అధికారులు బదిలీపై వచ్చిన కొత్తలో కొంచెం కఠినంగా వ్యవహరించి కొన్ని అక్రమ నిర్మాణాలు గుర్తించి సీజ్ చేశారు. తర్వాత వీరికి రావాల్సిన ముడుపులు వచ్చాయో ఏమో గాని అటువైపు కన్నెత్త చూడడం మానేశారు. ఒకవైపు వ్యాపారం, ఇతర ఆర్థిక లేవాదేవిలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.ఈ అక్రమార్కులు మాత్రం డబ్బు మధం తో అక్రమంగా అంతస్థులు వేస్తూనే ఉన్నారు. వీటిని నిరోధించాల్సిన అధికారులు ఇచ్చింది పుచ్చుకొని కళ్ళు మూసుకొని కూర్చుంటున్నారు. అధికారులు అందిన కాడికి దండుకొని గోతి కాడ నక్కల్లా మిన్నకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. శ్రీరామ్ నగర్ ఏరియా లో అక్రమ దారుడు యదేచ్ఛగా నిర్మాణం కొనసాగిస్తున్నాడని ప్రజావాణి లో పిర్యాదులు కూడా చేశారంటేనే పరిస్థితి అర్థం చేసుకోవాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమణం అక్రమ నిర్మాణాలపై అధికారులకు చరవాణిలో అడిగితే వారి హిస్టరీలో జవాబు చెబుతున్నారు. అంటూ కాళ్ల శాపం చేస్తున్నారు. మా బిల్డింగ్లు సీజ్ చేశారు మాకు ఒక న్యాయమా వారికి ఒక న్యాయమా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం అన్నట్టుగా ముందు ముందే నిర్మాణం జరుగుతుంటే ఫిర్యాదులు అందినప్పుడే దాన్ని ఉపేక్షించేది పోయి దానికి చైన్ మాన్ లు సహకరిస్తున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడక వెంకటేష్ ని గుర్తించేది ఎప్పుడు

### ప్రభుత్వంపై ఆశలతో 15 నెలలుగా ఎదురుచూపులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

తెలంగాణ ఉద్యమకారుడు భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పోచంపల్లి చేనేత బిడ్డ తడక వెంకటేష్ రాజకీయ ప్రస్తావం దాదాపుగా 35 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తూ, ఎందరో పార్టీలు మారిన కాంగ్రెస్ పార్టీలోనే ఉండి పార్టీని నిలబెట్టి భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర పోషించిన తడక వెంకటేష్ ను ప్రభుత్వం గుర్తించేది ఎప్పుడు పోచంపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ముందుండి నిలబడే వ్యక్తిత్వం.! దాదాపుగా పది సంవత్సరాలు పోచంపల్లి సర్పంచిగా సేవలందించిన నేతగా, మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదవుల ఆశ చూపిన, మూడు రంగుల జెండాను వదలని, మచ్చలేని నాయకుడు తడక వెంకటేష్ నేతను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తుంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి నీ గుర్తించేది ఎప్పుడు.!కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పదవి ఇచ్చి గౌరవిస్తుందో వేచిచుడాలి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు



## ఆయుర్వేదిక్ యునానిక్ క్లినిక్ ఉద్యోగి కల్లెట్ల బిక్షపతికి పరామర్శ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

నారాయణపురం మండల కేంద్రంలో ఆయుర్వేదిక్ యునానికి క్లినిక్ లో స్వీపర్ గా పనిచేస్తున్న కల్లెట్ల బిక్షపతి హార్ట్ స్ట్రోక్ తో గత నెల రోజులుగా అనారోగ్యానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కల్లెట్ల బిక్షపతి స్వగ్రామం నారాయణపూర్ లోని తన నివాసానికి వెళ్లి పరామర్శించిన సాగర్ కన్స్ట్రక్షన్ బిల్డర్ సూధం శేఖర్ సాగర్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, అక్కెనపల్లి వీరయ్య, బిక్షపతి ఆరోగ్యంపై తన కుమారుడు కల్లెట్లనర్సింగ్ సాగర్ ను అడిగి తెలుసుకున్నారు, మెడిసిన్ క్రమం తప్పకుండా వాడి త్వరగా కోలుకోవాలని తెలిపారు





## ప్రజలకు చెరుకు రసం పంపిణి చేసిన గణేష్ ముదిరాజ్

మియాపూర్ వార్త మిర్రర్ : ఎండలో అల్లాడుతున్న ప్రజలుకు చల్లధనం కోసం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ బస్టాండ్ వద్ద ఉచిత చెరుకు రసం కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు చెరుకు రసం పంపిణి చేశారు. ప్రజలకు ఎండవేడిమి నుండి ఉపషమనం లభించడం కోసం మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ కు చెందిన నాయకులతో కలిసి చెరుకు రసం పంపిణీ చేస్తున్నట్లు,. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని గణేష్ ముదిరాజ్ తెలిపాడు. ప్రతి ఒక్కరి గురించి ఆలోచించే స్ఫూర్తి తో ప్రతీ సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, ఇక ముందు ముందు కూడా మరిన్ని కార్యక్రమాలు చెపడుతామన్నారు.అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఎండలో అల్లాడుతున్న బాటసారులకు చల్లటి చెరుకు రసం ఆరోగ్యానికి ఎంతో మంచిదనీ, ప్రజలముఖాల్లో చిరునవ్వును చూద్దాం. ఇదే నిజమైన "మానవ సేవ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ శివారెడ్డి, జే. శ్రీను, రాము, నరేష్ పాల్గొన్నారు.



## పేదింటి అమ్మాయి పెళ్ళికి (ఈ ఎల్ వి) భాస్కర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత
### 50 వేల ఆర్థిక సహాయాన్ని అందించిన ఫౌండేషన్ అధినేత డాక్టర్ భాస్కర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

గట్టుప్పల్ మండలం తేరేటిపల్లి గ్రామంలో స్కూల్ లో స్వీపర్ గా పనిచేస్తున్న నిరుపేద కిన్నెర భూలక్ష్మి తన కూతురు వివాహానికి ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అధినేత, డాక్టర్ భాస్కర్ 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి పెళ్లికి ఆర్థిక సహాయం చేయడం లో గ్రామంలో ఏ సమస్యలున్న తనకున్న దాంట్లో కొంత సేవకు వినియోగిస్తానని తెలిపారు. ప్రజలకైనా గ్రామ సమస్యలకైనా (ఈ ఎల్ వి) భాస్కర్ ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి సాయిలు, మెల్లిగా శ్రీశైలం, సింగం వెంకటేష్, గిరి సత్తయ్య, అక్షర శ్రీనివాస్, పరిగెల రవి, లింగయ్య, దుర్గ సత్తయ్య, కట్ట నరసింహ, అమర్ గౌడ్, రోహిత్ గౌడ్, రాఘవేంద్ర రెడ్డి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## దుబాయ్ వారధి సంఘం
### ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు ఆర్థిక సాయం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రామాజీపేట్ గ్రామానికి చెందిన పలువురి కుటుంబాలకు దుబాయ్ వారధి సంఘం అండగా నిలిచింది. గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశంకి వెళ్లి కన్న ఊరికి సాయం చేయాలనే తపనతో సంఘం గా ఏర్పడి పలువురి కుటుంబాలకు, గ్రామానికి తమ వంతు సహకారం అందిస్తున్నారు. కాగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి చెందిన మైస ప్రశాంత్, మారంపెల్లి బాజయ్య అనే యువకులు మృతి చెందడంతో వారి కుటుంబానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అండగా నిలిచారు. వారి కుటుంబ సభ్యులకు 10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కాగా గ్రామంలో సేవ,ఆద్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దుబాయ్ వారధి సంఘం సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దసమందం వెంకటేశ్వర్లు, వాసరి రవి, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరి నరేందర్, దుబాయ్ వారధి సంఘం సభ్యులు తోకల నరేష్, న్యవనంది రాజ్ కుమార్, న్యావనంది రవి, న్యావణంది రమేష్, తొట్లె విష్ణు, జుంబర్థి వసంత్, నాయకులు సుద్దాల నర్సయ్య, డీలర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



## అనాధాశ్రమానికి చేయూతగా విశ్వశాంతి చిన్నారులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 15

ఒకరికి సహాయం చేస్తే ఆ సహాయం మళ్ళీ మనకు తిరిగి చేరుతుందని అనుకున్నారేమో స్కూలు పిల్లలెందరో కలిసి డబ్బులు జమచేసి తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం పాఠశాల ద్వారా అందించారు. రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో నాలుగవ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు గోదావరిఖని ప్రాంతం లోని ఎం డి హెచ్ డబుల్యూ ఎస్ ఆరఫన్స్ హోమ్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ " అనే అనాధ ఆశ్రమానికి విరాళంగా 20,000/- (ఇరవై వేలు) రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, షారూ, సంజన, ఇందుజా రజిత, శృతి, శ్రీజ, మనీషా, స్రవంతి, అపర్ణ ప్రత్యూష, మమత, సహస్ర రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు, హాస్టల్
### విద్యార్థినులకు జన్మదినాన బెడ్ షీట్లందించిన సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ ఏప్రిల్ 15:-( వార్త మిర్రర్) పాఠశాలకు ఏదైనా అవసరం ఉంటే తన వంతు సహకారం అందిస్తానని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ మండలం ఆలగడప మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు అందజేసి విద్యార్థులతో సరదాగా మాట్లాడి పాఠశాలకు ఏదైనా కావాలన్నా నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. సబ్ కలెక్టర్ పుట్టినరోజు పేద విద్యార్థుల మధ్య జరుపుకోవడంతో విద్యార్థులు ఎంతో సంతోషించారు. అదేవిధంగా పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం విద్యార్థినులకు బెడ్ షీట్లను అందజేశారు. సబ్ కలెక్టర్ అమిత్ ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎన్.హరిబాబు, మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్, ఆర్ఐ సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, హాస్టల్ వార్డెన్ సావిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# దేవుడి భూముల జోలికి వస్తే సహించేదే లేదు

- రామగిరి గుట్టను స్వాహా చేస్తున్న కాంట్రాక్టర్లు
- తవ్వకాలను వెంటనే నిలిపివేయాలి
- మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి





కల్వకుర్తి ఏప్రిల్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామంలో ఉన్న రామగిరి దేవాలయ భూములకు సంబంధించిన గుట్టలను కొంత మంది కాంట్రాక్టర్లు ఇష్టారీతిన ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్నారు. ఈ విషయం పై గ్రామస్తులు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు బిజెపి నేత తల్లోజు ఆచారి దృష్టికి తీసుకుపోగా ఆయన మంగళవారం నాడు రామగిరి దేవాలయ భూములను బిజెపి నాయకులతో కలిసి తవ్వకాలు జరుపుతున్న గుట్టలను పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులు రఘుపతి పేట కార్యదర్శి, స్థానిక ఎమ్మార్వో , సీఐ నాగర్జున,ఎంపీడీవో వారి కార్యాలయంలో కలిసి వెంటనే తవ్వకాలు నిలిపివేయాలని, ఇంత పెద్ద ఎత్తున తవ్వకాలు చేసి మట్టిని తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే చూసి చూడనట్లుగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. దేవాలయ భూములను రక్షించాలని సంబంధిత అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రభుత్వం స్పందించని యెడల ఆందోళన కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డి, రామచంద్ర రెడ్డి, నారెడ్ల శేఖర్ రెడ్డి, నరసింహ,శ్యాంసుందర్,శ్రీశైలం, సురేందర్ గౌడ్,నరేష్ చారి, కృష్ణారెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### ప్రపంచ గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
### భావితరాలకు అంబేద్కర్ జీవిత చరిత్రను పూర్తిస్థాయిలో అందించాలి

దేవరకొండ,ఏప్రిల్ 15 వార్త మిర్రర్ :ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జెఎసి నాయకులు అన్నారు. సోమవారందేవరకొండ నియోజకవర్గం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జన్మదినాన్ని పురస్కరించుకొని. దేవరకొండ డివిజన్ స్థాయిలో నిర్వహించినటువంటి అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో దేవరకొండ డివిజన్, నియోజకవర్గం పరిధిలోని గ్రామ గ్రామాన ఉన్నటువంటి డివిజన్ నియోజకవర్గం మండల గ్రామస్థాయి మాదిగ జెఎసి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డబ్బులు , కోలాటాలతోభారీ జన సందోహం ర్యాలీతో పట్టణంలోని రోడ్లన్నీ నీలిమయంతో జనంతో కోలాహలంగా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకోని పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకొని నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాదిగ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుర్తించబడటం గొప్ప విషయం అన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమైనదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ ఆలోచనతో పాలను అందించాలని కోరారు. విద్యుత్ సౌకర్యం లేని రోజుల్లోనే బుడ్డి దీపాల కింద చదువుకున్న అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఎదిగారని కొనియాడారు. ఆయన రాసిన గొప్ప రాజ్యాంగము వల్లనే నేడు దేశంలో చట్టాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు. దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ తరాలకు అంబేద్కర్ జీవిత చరిత్రను అందించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ ప్రస్తావించిన విధంగా బోధించు, సమీకరించు, పోరాడు, అనే దానిని ఒంటి పట్టించుకుని లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ అడుగడుగునా తెలంగాణ రాష్ట్రం వివరిస్తూ, బోధిస్తూ.. ఎక్కడైనా తెలంగాణ ప్రయోజనాలకు అన్యాయం జరిగిన పోరాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలి అన్నారు. ఆయన రాసిన భారత రాజ్యాంగం లో ఆర్టికల్ - 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మాదిగ జెఏసి నాయకులు చెప్పుకొచ్చారు. డిండి రోడ్ లో ఉన్న విఆర్కే



హొటల్ యజమాని ఎర్ర రాజు ఈ అంబేద్కర్ జయంతి ర్యాలీకి వివిధ మండలాల నుంచి గ్రామాల నుంచి వచ్చిన మాదిగ సైన్యానికి భోజనం ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో పోట్టపాక మురళి కృష్ణ, పొట్ట మురళి, ఎర్ర కృష్ణ జాంబవ్, పొట్ట ఆనంద్. అంకూరి శివ, అందుగుల సైదులు. పేర్ల మహేష్, పి శ్రీరాములు, గాదెపాకు జగదీశ్వర్, నల్ల నరసింహ,సిఎచ్ ప్రశాంత్. కొమ్ము ఉదయ్, అంకూరి నరసింహ, హరి గోవర్ధన్ కిన్నెర హరికృష్ణ, చిత్రం ప్రదీప్, కంబాలపల్లి ఆనంద్, మద్దిమడుగు రామస్వామి, ముదిగొండ ఎల్లేష్, యమ్ఈఎప్ నాయకులు ఎడి సత్యనారాయణ మరియు పులికంటి భాస్కర్ పాల్గొన్నారు.



## ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాల గురించి
### బాలికలకు,గర్భిణీలు,బాలింతలకు అవగాహన కల్పించాలి

మిర్యాలగూడ ఏప్రిల్ 15:- (వార్త మిర్రర్) పౌష్టికాహారంతోనే అందరి ఆరోగ్యమని మిర్యాలగూడ మండల ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అన్నారం సెక్టార్ టేక్యాతండాలో ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు పిల్లలు అంగన్వాడీలో అందించే పేరు పోషకాహారం తీసుకొని ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని గర్భిణీలు నార్మల్ డెలివరీ అయ్యేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్నారం సెక్టర్ సూపర్వైజర్ ఎస్ రాధిక మాట్లాడుతూ అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లల్ని గుర్తించి వారి పోషణ స్థాయి పెంపొందించాలని, తక్కువ ధరలో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాల గురించి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అన్నారం సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసి పోషకాహార ప్రదర్శించారు. కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిఓ ఎం.కళావతి, అంగన్వాడీ టీచర్లు కమల కవిత ఝాన్సీ ఆశా వర్కర్లు లక్ష్మి, సునీత పంచాయితీ కార్యదర్శి తాహెరా సుల్తానా, గ్రామస్తులు తల్లులు పాల్గొన్నారు



## చలో వరంగల్ విజయవంతం
### చేయాలని బిఆర్ఎస్ నేతలకు సబితా ఇంద్రారెడ్డి పిలుపులి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 14 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో లిబిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగబోయే భారీ బహిరంగ సభ "చలో వరంగల్"ను ఘనవిజయంగా నిర్వహించాలనీ, ప్రతీ కార్యకర్త తన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె స్పష్టం చేశారు. నియోజకవర్గం మొత్తం నుండి కార్యకర్తలు భారీగా తరలివచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియజేశారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి బలమైన కండగా నిలవాలని, వరంగల్ సభ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ శక్తిని ప్రతిపాదించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వేములపల్లి మండలంలో పోషణ పక్షం కార్యక్రమం

మిర్యాలగూడ ఏప్రిల్ 15:-( వార్త మిర్రర్) దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం హై స్కూల్ లో పోషణ పక్షం కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ పిఓ ఎన్.చంద్రకళ కోరారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు, గర్భిణి, బాలింతలకు, తీసుకోవలసిన పోషకాహారం, ఆరోగ్యం బాలల హక్కులు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు వారికి వివరించారు. ప్రతిరోజు భోజనంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని చిరుధాన్యాలు, పప్పులు, పాలు, గుడ్లు, ఆకుకూరలు, మునగకాయలు, పల్లీలు, బెల్లము, నువ్వులు, ఎండు ఖర్జూర మొదలైన ఆహారాలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. పాపకు అన్నప్రాసన అక్షరాభ్యాసం, గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఎన్.చంద్రకళ,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం,హెల్త్ సూపర్వైజర్ శాంతా, ఏపీఎం నిజాముద్దీన్, అంగన్వాడి సూపర్వైజర్ పరిమి రజిని, జే.నాగమణి హెల్త్ సిస్టర్స్ శైలజ, కవిత, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, పిల్లలు, బాలబాలికలు పాల్గొన్నారు



## లయన్ క్లబ్ ఎల్ఐసి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

దేవరకొండ ఏప్రిల్ 15 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా లయన్స్ క్లబ్ ఎల్ఐసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహాన్ తో కలిసి ప్రారంభింప చేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 డిగ్రీల ఎండ తీవ్రత పెరుగుతుందని ఎల్ఐసి తో పాటు బ్యాంకుకు వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు .ప్రజల అవసరాలను గుర్తించి సేవలు అందించేది లయన్స్ క్లబ్ అని తెలిపారు .ఈ చలివేంద్రాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి లయన్స్ క్లబ్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క చలివేంద్రాలని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, నీల బుచ్చయ్య ,వనం శ్రీనివాస్, తిప్పర్తి రుక్మారెడ్డి, కర్నాటి గోవర్ధన్ నీల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్కు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి

మిర్యాలగూడ ఏప్రిల్ 15:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని వేప చెట్టుకు టవల్ తో వేలాడుతూ 30-35 సంవత్సరాల వయస్సున్న ఒక గుర్తు తెలియని పురుషుడి మృతదేహం వేలాడుతూ కనిపించిందనీ మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సిబ్బంది రూరల్ పోలీసు స్టేషన్కు సమాచారం అందించారు. ఒక పశువుల కాపరి గమనించి, స్టేషన్ మాస్టర్ కు సమాచారం అందించారు.పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతుడు రెండు మూడు రోజుల క్రితం టవల్ తో ఉరి వేసుకున్నట్లు గమనించామని రూరల్ ఎసఐ లక్ష్మయ్య తెలిపారు. మృతదేహం పక్కన ఒక చొక్కాలో ఈ నెల 12 నాటి సికింద్రాబాద్ నుండి సెరామ్ (కర్ణాటక) కు రైల్వే టికెట్ పోలీసులకు లభించింది. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి కి తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన ఎవరైనా మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఫోన్ నంబర్ 8712670189, మిర్యాలగూడ రూరల్ సీఐ 8712670151లకు ఫోన్ చేయాలని కోరారు.

## నారాయణపూర్ మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులుగా ఇడుకుల సురక్షితం గుప్త ఏకగ్రీవ ఎన్నిక.

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నారాయణపూర్ మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు తిరందాసు ధనుంజయ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశంలో మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా ఇడుకుల సురక్షితంగుప్తా, ఉపాధ్యక్షులుగా రాము, ప్రధాన కార్యదర్శిగా జింకల లింగస్వామి, కోశాధికారిగా తేలుకుంట్ల భాస్కర్ గుప్తా, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే మండల అడ్వైజర్ గా గట్టు జగన్నాథం గుప్తా ని ఎన్నుకున్నారు ఇట్టి సమావేశానికి జిల్లా జాయింట్ సెక్రెటరీ వీరమల్ల ఓంకార్ గుప్తా, ఈసీ మెంబర్ నరసింహ మరియు చౌటుప్పల్ మండల ప్రెసిడెంట్ ప్రతాపరెడ్డి నారాయణపూర్ మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే బాలునాయక్ ను సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

దేవరకొండ ఏప్రిల్ 15 వార్త మిర్రర్ :గత 30 సంవత్సరాల మాదిగ దండోరా పోరాటం ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా అనేక ఉద్యమాలను నిర్వహించడం జరిగింది, సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ అసెంబ్లీ చట్టసభలలో తీర్మానం చేసి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, వర్గీకరణ జీవోను విడుదల చేయడం హర్షిస్తూ దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్యానల్ స్పీకర్ నేనావత్ బాలు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ, %వీ=ూా% జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిమడుగు రవి మాదిగ, చింతల ఆంజనేయులు,దేవరకొండ కాంగ్రెస్ మండల కోశాధికారి ఎర్ర నగేష్ యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిలు వివిఆర్ దుబ్బ చరణ్ అంకురి మల్లేష్, వెంకటేష్, నరసింహ, రమేష్ ,శివ, నాయకులు, పాల్గొన్నారు,



## అల్మాస్ గూడ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 15 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ కమాన్ నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్న అనాధ ఆశ్రమంలో సందర్శించిన సినీ హాస్యనటుడు, బాబు మోహన్







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 15 చౌటుప్పల్ మండల కేంద్రంలో మంగళవారం రోజున అమ్మ నాన్న అనాధ ఆశ్రమానికి విచ్చేసిన సుప్ర సిద్ధ సినీ ప్రముఖులు మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ సందర్శించడం జరిగింది మొదట శివాలయం లో ఘనంగా పూజలు నిర్వహించి ఆ తరువాత నూతనంగా నిర్మిస్తున్నటువంటి శివాలయానికి ఇటుక అందజేసి ఆనాథలు ఉన్నటువంటి భవనానికి చేరుకొని అనాథల పలకరింపు చేసి వారిని చూసి చలించిపోయి ఇలా తను కూడా సేవలు ముందు ఇంకా చేస్తానని చెప్తూ ఆశ్రమం యొక్క పరిసరాలు అన్నీ విక్షించి వారికీ చాలా నచ్చి ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు శంకర్ ని అభినందించారు. తర్వాత పునర్జన్మ కార్యక్రమం లో భాగంగా ఒక అనాధ కి పూర్తి గా పునర్జన్మ తన చేతుల మీదగా జరిపించారు.తాను ఇలాంటి సేవ చేసే భాగ్యం కల్గినందుకు పూర్వజన్మ సుకృతంగా భవిస్తున్నాను అని తెలియజేశాడు. అనంతరం ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు శంకర్ ప్రత్యేక గా వారికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం గూడూరు గ్రామంలో

### మరోసారి మానవత్వం చాటుకున్న శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ నరేష్ ప్రజాపతి

(వార్త మిర్రర్ ప్రతినిధి చిలివేరు జంగయ్య )ఏప్రిల్ 15:కుమ్మర శాలివాహన ప్రజాపతి బంధువులకు నమస్కారం. జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన శ్రీ రాజారపు ఎల్లయ్య ప్రజాపతి ఏప్రిల్ (07-04-2025 ) సోమవారం స్వంత వాహనంపై స్వ గ్రామానికి వెళ్తుండగా ఇప్పగూడెం గ్రామం వద్ద ప్రమాదవశాత్తు కింద పడిపోవడం వల్ల చీకట్లో ఎవరూ చూడకపోవడం వలన మంగళవారం ఉదయం వరకు ఎటువంటి సహాయం చేసేవారు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రమాద తీవ్రత ఎక్కువైనది. గాయాలు ఎక్కువగా తగిలినవి. వారి కుటుంబము కూలి పనులు మరియు కుండలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నది. వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. పేదరికంలో ఉన్నారు. ప్రస్తుతం హనుమకొండ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్నిడిగొండ నరేష్ ప్రజాపతి సలహా మేరకు ట్రస్టు తరఫున 50 వేల రూపాయలను హన్మకొండలోని అంజలి కిడ్నీ కేర్ ఆస్పత్రికి వెళ్లి వారికి ఆర్థిక సహాయాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి దునుకు వేలాద్రి ప్రజాపతి కోశాధికారి దాసారం సతీష్ ప్రజాపతి పాల్గొనడం జరిగింది. ఆర్థిక సహాయాన్ని రాజారపు ఎల్లయ్య ప్రజాపతి మరియు భగత్ ప్రజాపతి అందివ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాలలో ఎంతోమంది కుమ్మర శాలివాన ప్రజాపతి సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలకు పెళ్లిళ్లకు పుస్తె మేట్టలు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం కుల బంధువులకు అనుకోని పరిస్థితులలో కష్టాలు ఎదురైతే సహాయంగా మేము



ఉన్నాము అంటూ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ నిడిగొండ నరేష్ ప్రజాపతి ఆధ్వర్యంలో ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ ఉన్నది. ట్రస్టు నిర్వాహకులకు రాజారపు ఎల్లయ్య ప్రజాపతి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తూ నిరుపేద కుమ్మరులకు అండగా నిలవాలని ఆ భగవంతుడు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ నిర్వహించే అన్ని కార్యక్రమాలకు ఆశీస్సులు అందించాలని మనసారా దీవించడం జరిగింది. అరూరి శ్రీశైలం ప్రజాపతిశాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ స్టేట్ కోఆర్డినేటర్



## సన్నబియ్యం - సహపంక్తి భోజనం కందుకూరులో బీసీ నేత ఇంట్లో కెఎల్ఆర్ విందు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 15 ...తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.రేషన్ దుకాణం ద్వారా సన్నబియ్యం పొందిన బీసీ నాయకులు ఎడ్ల మహేందర్ ముదిరాజ్, రాములు ముదిరాజ్ ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... ధనికుడు తినే అన్నం... పేదోడు సైతం కడుపు నిండా తినాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని తెచ్చారని కొనియాడారు.సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేసేలా కాంగ్రెస్ నేతలు కృషి చేయాలని లక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు సహా అన్ని విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబని కి ఆర్థిక సహాయం అందజేసినరేషన్ డీలర్ల సంఘం

వార్త మిర ఏప్రిల్ 15 యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామానికి చెందిన డీలర్ జెల్లా పుల్లమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్య కారణంతో మరణించారు కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుటుంబసభ్యులకి రూ పాయలు 50,000 ఆర్థిక సహాయం ని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్ జిల్లా అధ్యక్షుడు ఎలుగల రాజయ్య చేతుల మీదుగా అందజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్, జిల్లా కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఐతరాజు యాదయ్య, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నారాయణపురం మండల అధ్యక్షుడు దూడల బుచ్చయ్య, ఐఎంజి పాయింట్ అధ్యక్షుడు శ్రీ సూర్వి వెంకటేష చౌటుప్పల్ డీలర్లు రేవల్లి సత్యం, వెన్ రెడ్డి సురేష్,గుమ్మడి రాజశేఖర్ రెడ్డి, పబ్బు శ్రీనివాస్ తెలుకుంట్ల రాజేశ్వర్, బొజ్జ వెంకటయ్య, చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకి కృషి





వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 15

సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ మరియు చింతలూరు గ్రామాల్లో జగిత్యాల రూరల్ విద్యుత్ శాఖ ఏ.డి.ఈ. శ్రీ టి.సింధూర్ శర్మ, వడ్డేలింగాపూర్ ఏ.ఏ.ఈ. సి. హెచ్. రాజేశం ఆధ్వర్యంలో రెండు సింగిల్ ఫేజ్ 25 కే వి ఏ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ శ్రీనివాస్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మల్లారెడ్డి, లైన్ మెన్ ఆంజనేయులు, అసిస్టెంట్ లైన్ మెన్ శ్రీనివాస్, మహేష్, వడ్డేలింగాపూర్ ప్రజా ప్రతినిధులు పాలకుర్తి రవి, రమేష్, మధు, చింతలూరు గ్రామ ప్రజా ప్రతినిధులు, అనుపురపు శ్రీనివాస్, ఓరుగంటి భూమ రావు, కదుర్ల రవి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




## మిర్యాలగూడ సబ్ కలెక్టర్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ సిబ్బంది,

మిర్యాలగూడ ఏప్రిల్ 15:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. మంగళవా రం ఆయన జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ లోని తహసీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టిన సుమారు ఏడున్నర నెలల్లో ప్రజల, ప్రభుత్వ పనులు సజావుగా సాగుతున్నాయని, మరింత పటిష్టంగా మెరుగ్గా సేవలు అందించాలని ఆయన కోరారు. డివిజన్ కు మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరారు. అదేవిధంగా జర్నలిస్టులు కేక్ కట్ చేసి, పూలమాలలు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డైమండ్ చెస్ అకాడమీ, నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ డైమండ్ మాషిట్టి శ్రీనివాస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపగా, సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హమీదుద్దీన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు శాలువాతో సత్కరించి, కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ, దామరచర్ల? మాడుగులపల్లి, తహసిల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లాల్, సురేష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ లు ఎండి.అస్లాం, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, మంద సైదులు, రాంప్రసాద్ పాల్గొన్నారు.